**"అసలు లోకంలో పెతీ వద్దతి వూరు పేరునీ -సంఘం పేరునీ పుట్టించి అస్తులునోళ్లు లేనోళ్ళి ఏ్తుంద్రడు. అవునంతావా? కాదంతావా?**

**తా**మర సెరువు గర్భంలోపల ఓలుగుమ్మి మదుంకాసి సొమ్మల గుంటలు సొమ్ములు మేపుతున్నారు. అడ్డబుర్ర అప్పారావు ఆల పశువులూ, గేదెలూ, ఎద్దులూ, పెయ్యిలూ కాపలా కాస్తుంటే ఆ వున్న గుంటలందరూ 'సిరతా బిల్లాట' ఆడుతున్నారు.

దెయ్యాల మొగుడు వుజ్జీవోలు సిరత సిమ్ముతుంటే, గొర్రెగుడ్లు సాంబన్న వుజ్జీవోలు బిల్లని పల్లు పడతన్నారు.

దేవుడు సిరతబిల్లని బొండీలోపెట్టి తెడ్డుతోని ముచ్చిముమ్మారు కొట్టిన దెబ్బలకి ఆ సిరత ఆ సెరువు నడింరేవు కాడకెల్లి పడింది.

సాంబడు వుజ్జీవోలు ఆ సిరతని పట్టుకోడానికి పరుగెత్తేరు. దెయ్యాల మొగుడు వుజ్జీవోలు బొండీని కప్పేసేరు. కప్పిన బొండీని కనిపెట్టడమే ఆ ఆటలో వున్న పోటీ.

సిరత పట్టుకున్న వుజ్జీవోలు కూత కుయ్యడం ఆరంబించేరు. ఆ కూసిన కూత కప్పిన బొండీ కనిపించినంతవరకూ ఆవకుండా అలాగే వూపిరి బిగపట్టి కూస్తూనే వుండాల. ఒక వేల వూపిరి ఆగిపోతే అక్కడనుంచి మరి మూడు దెబ్బలు ముందుకు కొడతారు ఆటలో, మేటిగాలు.

అందుకని ఆ సిరతని పట్టుకున్న బూరిబుగ్గల బలరాము, ఓపిబుగ్గల శీతిగాడు వూపిరి బిగించి

ఊ....ఊ.... రు.
ఉరుములు-
మెరుపులు
వుటాపి తీగెలు
గవినీ- గజ్జెలు
గంటా మువ్వలు
కతీ తక్కడి కడి కతీ తక్కడీ—
కతీ తక్కడి కడి— కతీ తక్కడీ— అని—

ఒక గొంతు "కూసీ - కూసీ" అలిసిపోతే రెండవ గొంతు ఆ కూతను అమాంతంగా అందుకొని—

అగడం— పగడం
తవిటికి దంతం
గిరగిర సెక్రం
గింజోవా—
అహ ! వుహం
కతీ తక్కడి కడి కతీ తక్కడీ

కతీ తక్కవు కడి కతీతక్కడీ— అని సాంబన్న వుజ్జీవోలు శంఖునాదంచేస్తూ సెరువురేవు కొడెల్లా పరుగెడుతుంటే ఆ ఒడ్డునున్న కప్పలు ఆ నీరులోకి "తుప్పు తుప్పు" నెగుర్తూ పడుతున్నాయి.

కూతలో ఎక్కడయినా బెక్కు వినిపిస్తాదేమోనన్న ఆశతో ఆల్తోపాటు దెయ్యాల మొగుడు వుజ్జీవోలు సెవ్వులు సెవరపిల్లిలాగ రిక్కపెట్టి సరిసమానంగా పరిగెడుతూనే వున్నారు.

అనుకున్నట్టే బలరాం నీరసోడవడం వల్ల కూత కూసీకూసీ పుసుక్కున ఒగ్గేసినాడు.

మళ్ళీ మూడు దెబ్బలు ముందుకు కొట్టడానికి దెయ్యాల మొగుడికి 'సేన్సు' కుదిరింది. దెయ్యాల మొగుడు దెబ్బంటే దెయ్యాలకే అబ్బా!


దెయ్యాల మొగుడు మూడు దెబ్బలు కొడితే ఆ దూరం పరుగెత్తి రాడానికి— మూడు సెరువుల నీరు తాగవలసిందే— అంత దూరం అంత దెబ్బా కొడతాడు.

అందుకే ఈగిపోతున్న పార్టీవోలుకి గుండె బెదురు పట్టుకుంది-ఆడు ఏ పార్టీలో వుంటే ఆ పార్టీవోలు గెలవడం ఖాయం.

ఆలందరికన్నా దెయ్యాల మొగుడు పెద్దోడు. పదెనిమిదీ పందొమ్మిది సంవత్సరాల వయస్సు వున్నవాడు. మిగతావోలు ఆడికన్నా నాదారోలు. బలం తక్కువోలు. అందుకే సొమ్మల గుండీలందరూ ఆడిన్ని "గణాధిపతిగా" చూసుకుంటారు.

చెట్టుకు పండు ఎంత సిగురున్ననా ఎక్కి తెంపగలడు. కాష్ఠాల కాపి పశువులు మేతకెలిపోతే భయం లేకుండా తిప్పికి రాగలడు. కేట్లబారుతోని పిట్టల్ని కొట్టగలడు. సెరువుల్లో, నూతుల్లో ఈత కొట్టగలడు. వూర్లో సంగిడీలు ఎత్తడంలోను, కర్రసాము తిప్పడంలోను మెడ్డువారీతనం చూపిస్తాడు. పొలంలో బల్లితోలడంలోనూ, బరువులెత్తడంలోనూ, వస్తాదిలాగా సాహసిస్తాడు.

ఏ వేలప్పుడు ఏ పని చెయ్యమన్నా— ఏ ఆపద దాటించమన్నా నేర్పుగా, ఓర్పుగా పనిచేస్తాడు. సొమ్ములు కాపినోలుకి పెదనక్కలనుండి ఏదుపందుల నుండీ ఎర్ర సిందవలనుండీ అపాయం రాకుండా అడుకుంటాడు. పశువుల్ని కాస్తుంటాడు- పొలంపనులూ చెయ్యడానికి [illegible]





అలాంటోడు సేతికి సిరతబిల్ల మల్లీ-ఎల్లీసరికి ఓపిబుగ్గల బలరాముకి ఓపిక లన్నీ జారిపోయాయి.

సిరతని పట్టుకున్న దెయ్యాల మొగుడు దెయ్యంలాగ నవ్వుతూ చేతిలో కఱ్ఱ తెడ్డుని బిగించి బిగువుగా పట్టుకున్నాడు. సత్తువ పూనించీ-జబ్బ సాగదీసి తెడ్డుని ముచ్చిముమ్మార్రు ముద్దులాడి మూడు దెబ్బలు కొట్టీసరికి ఆ తెడ్డు బిల్ల "ఖింగ్. ఖింగ్. ఖింగ్." మంటూ సరాసరి జాలా రోలు పాకదగ్గిర నిలబడిన పెంటయ్య కాలుకి తగిలింది.

కాలు నుఱ్ఱు మనీసరికి వల్లు మండింది.

సొమ్ములు గుంటలు దెబ్బే అనుకున్నాడు.

సొమ్ములోలు దుక్కు చూసేడు.

ఆ దగ్గర్లోనే నిలబడి అప్పారావు నడాకాళం సినుకులు కింద ఎండకాస్తూ పొలంలోపడి చేను మేస్తున్న పశువుల్ని కాపలా మరిసిపోయి—

ఎండా - వానా
నక్కలికీ - కుక్కలికీ
పెళ్ళి—
బాతు గుడ్డిత్తాను.
బాదో- బాదో.
కోడిగుడ్డిత్తాను
కొట్టో- కొట్టో అని.

ప్రకృతి పాటలు పాడుతూ ప్రకృతి నేర్పిన నాట్యాన్ని చేస్తున్నాడు.

అంతలో పెంటయ్య కేక విన్నాడు.

పెంటయ్య పట్టుకున్న కఱ్ఱబెత్తాన్ని చూసేడు.

"వచ్చే! వచ్చే!" అని గాలికన్నా గట్టిగా వినిపించినట్టు కేకలేసుకొని యింటి వారి పట్టేసేడు.


అప్పుడు తెలిసింది సిరతా బిల్లాటోలుకి పశువులు ఏటవుతున్నాయో, ఎక్కడ మేస్తున్నాయో, ఎవులు కాస్తన్నారో అన్న సంగతి.

ఆ సెరువు రోడ్డుగట్టు తప్పించి ఆ కింది గట్టువరకూ కనిపించే పొలాలు—పచ్చగడ్డి మెరకలూ, పెసరసేలూ, ఇనక గుడ్డెలూ అన్నీ ఆడివే—

అయితే ఆ సెరువు మాత్రం వూరందరిదీ. రోజూ వూరందరి పశువులు ఆ సెరువులో మేస్తుంటాయి— అందులో గడ్డివి కుమ్ముతుంటాయి. కుమ్మిన గడ్డినే తింటుంటాయి. అందుకే ఆ సెరువులో పచ్చగడ్డి పరకలు ఎంత తొలకరి రోజుల్లో చూసినా మొరికెలు దేరిన పరకల్లా కనిపిస్తాయి.

ఆ వుమ్మడి సెరువు గర్భంలో వుమ్మడి హక్కని పెంటయ్య పశువులు కూడా వాటా వారీగా మేపుతుంటాడు. అక్కడ గరికి మొరికలవ్వగానే సొంత మెరకలు మీద గరికి మేపడానికి సొంత పశువులు తోలుకెల్తాడు.

అంతవరకూ కలిసున్న పశువులు ఆపు చేసిన పచ్చగడ్డి మెరకలు మీద మెయ్యడం పక్క పశువులు చూసి పరుగెడుతుంటే—కానిపశువులని కఱ్ఱతో కొట్టడం చేస్తుంటాడు పెంటయ్య.



# ఎల్లెపందరి

## పైటకొంగు సూత్రం

ఒరశాలో ఉన్న మనిషి అతిలోకసుందరి అంటే ఎవరొప్పుకుంటారు? నగ్నంగా ఉన్న చింతామణిని చూస్తే వైరాగ్యమేకదా కలిగింది! అందుకే దేశ సంచారం చేసిన ఒక సాహితీపరు డీలాటి సూత్రాన్ని వెలయించాడు.

నాంధ్రీ పయోధర ఇవాతి తరాం ప్రకాశో
నో గుర్జరీ స్తన ఇవాతి తరాం నిగూఢః
అర్థో గిరా మపిహితః పిహితశ్చ పశ్చాత్
సౌభాగ్యమేతి మరహట్ట వధూకుచాభః॥

ఆ రోజుల్లో తెలుగు పడుచులు పైటను వేసుకున్నా అది లేనట్టే వుండే దట. గుజరాతీ పడుచులు దుప్పటిలా కప్పేసుకునేవారట. మరాటీ అమ్మాయిలు మాత్రం పైటను ధరించవలసిన రీతిలో ధరించేవారట. మాటల అర్థం కూడా అలా అర్థవ్యక్తంగా వుండడమే సొగసు అంటున్నాడీ కవితా రసజ్ఞుడు. వర్డ్స్ వర్త్ ఈ మాటనే ఇన్ మెమోరియంలో 'వర్డ్స్ లైక్ నేచర్ హాఫ్ రివీల్. అండ్ హాఫ్ కన్సీల్ ది సోల్ విథిన్' అన్నాడు.

—సౌభరి

అయినా ఆ పచ్చగడ్డి మెరకలు పెంటయ్యవని —

పశువులు కాసినోలుకి తెలుసునుగాని గడ్డిమేసే పశువులుకి తెలియకపోవడంచేత కాసినోలు కసింత కన్ను సొలెడితే చాలు 'ఝూమని' అడుగులేసుకొని ఆ మెరక లెక్కి దవిఁరి దవిఁరి- బుక్కి- బుక్కి తినేస్తునే వుంటాయి. పెంటయ్య కర్ర పట్టి కొట్టినంతవరకూ కదలవు.

ఇప్పుడు కొన్ని పశువులు ఆ పనే చేస్తున్నాయి. అది జూసేడు పెంటయ్య. పెంటయ్యని చూసేరు పశువులు కాసినోలు. పెంటయ్యని సూడాలని చూస్తే కాటి మీద కాలిపోయిన మొజ్జులాగ కనిపిస్తాడు. గాడుపొచ్చిన మనిషిలాగ సూత్తాడు. అనాది మనాదోలు దొరికితే ఆల మీద ఎలుగుబంటి పడినట్టు పడి—చావ గొడతాడు. పెద్దలుగాని అడిగితే-తప్పు సెయ్యందే—ఎవ్వరిమీదా చెయ్య చేసుకోనని అంటాడు. అంతవరకూ గుక్కలు మింగుతాడు, సమయం కనిపెడతాడు. మనుషుల పని పడతాడు.

పెంటయ్యకి ఈ గుంటలుమీద గురి ఎప్పటినుండో వుంది. ఏదో ఒక ఒంక పెట్టి ఒక్కొక్క గుంటడ్ని గుండెలిరగ బొడాలనే చూస్తున్నాడు.

ఆ పిల్లలు సిన్నసిన్న పిల్లలు కారు సిసింద్రీ బుడ్డీలాటోలు, సివంగీ పిల్లలు లాటోలు, ఆకలాకలని ఆల తల్లిదండ్రుల్లాగ కడుపులు గోక్కొని పిల్లలెప్పుడూ బతకలేరు. ఒకవేల కొడతారని తెలిస్తే, కనిపించే వస్తువుని అవసరం మేరకు కాచేసి కడుపు నింపుకుంటారు. అందులో పశువులు కాసిన పిల్లలు కమ్మకట్టుగా వుంటారు. సెరువు గట్టులాగ పట్టుదలగా నిలబడతారు.

ఎతికి— ఎతికీ ఎక్కడా గడ్డి దొరకక పోతేపెంటయ్యపొలంలో మిట్టమధ్యాహ్నమపుడు - పచ్చగడ్డి కోసి - మోపులేసి - మోసుకుపోయి ఆకలి పశువులుకి - ఆహారం ఏసేవారు! పొద్దల్లా పారపట్టి శలగ సేని తవ్వితే ఆలమ్మ-నాయనకి అడ్డెడు పిక్కలే యిస్తన్నాడని సెప్పి అవ స్తదీరా కాయలు దినడం అవ్వకుంటుందని సెప్పి అర్ధరాత్రి సెలగ గుడ్డెలు మీదపడి, ఆ సేని పీకి ఎచ్చుకాయలన్నీ ఏరుకొని అప్పుడు కప్పుడే జనప గుడ్డెల్లో "కోబలిదాకల్లో" వుడకబెట్టి కడుపునిండా తినేవాల్లు. ఇంటికాడ కసింత అంబలి తక్కువైతే పెంటయ్య పొలంలో కంది సెట్టులు మీదపడి కందిబొట్టలు కడుపునిండా తినేవారు. చుట్టలూ, బీడీలూ లేకపోతే— సూసి-సూసి- అరటిగెల్లు నరికి- కోవిఁటాయన కొట్టు కమ్మేవారు. పండక్కి డబ్బులు కూడేసుకోడానికి నేకి జనువులని సెప్పి పెద్ద జనప మొక్కలుకూడా కలిపి పీకి సెరువులో వూరేసి సేకు తయారుచేసి వచ్చిన డబ్బులు వాటాలేసుకునేవారు—

ఈ పనులన్నీ పెంటయ్య తలుసుకుంటుంటే వంటిని చెదపట్టి కొరుకుతున్నట్టు కిడకిడలాడి పోతుంటాడు.

బతుకులుకోసం ఆ పిల్లల తల్లిదండ్రులు పెంటయ్య ఇంటిచుట్టూ తిరుగుతుంటే ఆల పిల్లలు తన పొలంలో బతుకుని చూసుకోవడం పెంటయ్య కనిపెట్టి కన్నెర్ర బెట్టేడు.

కర్రపట్టి కోపంతో ఎర్రికేక లేసేడు. ఆ అరుపులుకన్నా ముందే మెరుపుల్లా ఆ పశు కాపర్లు ఎగిరి గెంతడం ప్రారంభించేరు.

దెయ్యాల మొగుడు సెరువులోకి దూకి ముక్కుపట్టి మునిగీత కొట్టుకెల్తుంటె— గొర్రిగుడ్లు సాంబడు కోటమీద పిట్టగోడలు గెంతుతున్నట్లు సేపలగుమ్ములూ, సేలుగట్టులూ, పాము పుట్టలూ దాటుతున్నాడు. అడ్డబుర్ర అప్పారావు దొలిగెల్లి దొలిగెల్లి జీంగడ్డి దుబ్బుల్లో ముడుకుల్తోని దేకిరెల్తన్నాడు. ఆ వునోల్లు తాటిసెట్లు పెండెలు కాసి, ఈత రెమ్మలు పట్టి ఎక్కుతున్నారు.

గావుకేకలేసి గాడిదపరుగులో వస్తున్న పెంటయ్య ఆ పిల్లలాడుకున్న సిరతాబిల్ల బొండీదగ్గిర కొచ్చేసరికి కాలు పీకేసి — శరీరం సల్లబారిపోయి నిలబడిపోయేడు.

ఆలు మరి దొరకరని ఆశ చాలించుకున్నాడు. కాని! తన గడ్డి మెరకమీద ఆవలించి పచ్చగడ్డిని- హాయిగా మేస్తున్న ఆల పశువులమీద ఆ కోపం. సల్లార్చుకోడానికి అనాది మనాదిగా దొరికిన పశువు నల్లా దుల్లగొట్టి బాదుతున్నాడు. వోరు

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం
దురభ్యాసములకు లోనై.
దాంపత్యసౌఖ్యంపొందలేనివార్కి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోస్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా, ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు.A.P.

# వ్యాకరణంలోంచి

వాక్యంలోకి
నవ్వింది
పగ్లియాచి నవ్వింది
నవుతూంది నవ్వుతుంది
ఏడవలేక ఇంక చేసేదిలేక
ఇంకెప్పుడూ చేసేది ఏమీలేక
ఏమి చేసేది యింకెప్పుడూ ఏమీలేక
పగ్లియాచి నవ్వింది
ఐరోపా ఖండంలోని ముండలందర్లోకీ
అందగత్తెయైన పగ్లియాచి అందర్లోనూ
పగలబడి దిగాలున నవ్వింది
నవుతోంది నవుతూంటుంది
వెకిలిగా తెరచిన వాకిలిగా
వ్యంగ్యంగా వొంకరగా అలవోకగా కల
బోతగా
హేళనగా ప్రార్థనలా క్రోధంలా క్రుద్ధంగా
చేటిగా చెనటిగా చెలిగా చెక్కిలిగా
చక్కెరలా
హేలగా బేలగా దీనగా హీనగా
అభ్యంతరంలో భగ్యంతరంలా
నిరభ్యంతరంగా
సులభంగా సులభ్యంగా సులక్ష్యంలా
సలక్షణంగా
హోమంలో వేదంలా ముండతగాదాల్లో
వాదంలా
రాత్రి కలలో చదివిన చందమామ అలలో
కనులముందు పారాడిన మబ్బుల
పరదాల కదలికలోని
జానపద జవరాలు పగ్లియాచి
పగటి పూట పనిపిల్ల రాత్రిలోన రాకాశశి
నవ్వింది నవిపోయింది ఏడవలేక
ఐరోపా ఖండ ముండనం చేసి
అదృశ్యమయింది అభూతకల్పన
పగ్లియాచి
నభూతి నభవిష్యతి పగ్లియాచి ఇంతాజేసి

(ఇది 'బాధ' గురించి నాకు రాసిన వడ్డెర చండీదాస్ గారికి ఆనందంతో)

—వి. మోహన ప్రసాద్

లేని ఆ పశువులు దూరంగా పారిపోతున్నాయి.

ఆ పరుగెడుతున్న పశువుల్లో పొడిచిన సూదికొమ్ముల నక్కెద్దు వుంది. ఆ ఎద్దు పెంచిన మనిషినీ, పెంచని మనిషినీ పోలుస్తాది. కొత్త మనిషిని—ఎగ్రెత్తిపొడుస్తాది. దానిని కొడితే తప్పకుండా తిరగబడతాది.

అన్ని పశువుల్నీ కొట్టినట్టే దాని సూదికొమ్ముమీద 'సుర్రు' మన్నట్టు కొట్టేడు పెంటయ్య.

అంతేమరి! ఎద్దుకి రంజికం అంటుకుంది. బుస్సు బుస్సుమని నాలుగుకాళ్లూ ముడిసింది. మెడ కిందికి దించి మోర సిట్లించి దాని సూపులు సూదికొమ్ములూ కోపంలో కిడినట్టు సూపి పెంటయ్య పని పట్టేడానికి రంకేసింది.

అదిగాని పొడిస్తే పెంటయ్య ఆకాశానికి అంటుకుంటా ననుకున్నాడు. బతికి బయబపడడానికి నాలుగుప్రక్కలా పరుగెత్తుతున్నాడు. అప్పుడప్పుడూ భూమిని నాలికతోని నాకుతున్నాడు.

పెంటయ్యని చూసి పశు కాపర్లు దొలిగెల్లినట్టు, ఎద్దుని చూసి పెంటయ్య దొలిగెల్లి దొలిగెల్లి పారిపోతున్నాడు.

ఆ సిత్రాన్ని పేలు మద్యనుండీ చెట్ల కొమ్మల ఇరుకుల్లెల్లీ, గట్టు పుట్టల పక్కల కాసి నక్కి నక్కి చూస్తున్న పశువుల కాసినోలు పకపక నవ్వుతూ పల్లు దబ్బల్లిస్తూ పరవశించిపోతున్నారు.

పెంటయ్య అష్టకష్టాలు పడి ఆ ఎద్దుని తప్పించుకొని రోడ్డుగట్టెక్కేడు.

పట్నంనుంచి వస్తూ చింతచెట్టు కింద వుంచిన సైకిలు పట్టుకొని చేపలోలకి చేపలు యింటికి పంపించమని కేక లేస్తూ ఎలిపోయాడు.

పశువులు కాసినోలు పశువులు దగ్గరికి చేరుకున్నారు- చేరుతున్నారుగాని ఒక్కడికీ మనసు మనసులోను లేదు.

అక్కడొక పేడకుప్పవుంటే ఆ కుప్పసుట్టూ కూకొని చెవులు కొరుక్కున్నారు.

"ఎద్దు మూలం గండం గడిసిందిగాని పశువుల్ని బందిరిశాల్లో పెడితే జెరిమానా ఏస్తే ఆ డబ్బు ఎవుడు కడతాడు? ఆ బాధలెవులు పడతారు?" అని పొర్లుకొచ్చిన కుక్కల్లాగ ఆ కుప్పచుట్టూ గుయ్- గుయ్ మని తిరుగుతున్నారు.

అలగనీసరికి ఓపిబుగ్గల బలరాముకి గుండె జల్లుమంది.

"అవున్రా అసలకే నాను కోవిఁటోలు ఆవులు కాత్తన్నాను. మా అమ్మ అప్పుడప్పుడు సల్లందులకి నంచుకి తెచ్చిన పిండొడేలికీ, సాయింకాలం ఏలపుడు తెచ్చిన సుట్టపీకలకీ వుప్పుగల్లుకీ ఆ జీతం లెక్కలు కట్లిత్తాడు. దానికి తోడు ఈ జెరిమానా డబ్బులు ఇరిపిత్తానంటే ఏటి సెయ్యడమో ఏటో?" అన్నాడు బలరాం.

"అదీ నిజమే పాలు తాగినోలకి ఈ బాధలేటి వుండవు. పోసీ పొరపాటున పక్క పొలంలోను పచ్చగడ్డి మేసేయని ఈ పాలు తాగినోలూ, ఆ జెరిమానా ఏసినోలూ వూసుకైనా అనుకోరు. పశువులు కాసినోలు మేం తప్పు జేసేమని తన్నులు తంతారు. తన్నులు కాయడానికి వప్పుకోకపోతే జెరిమానా డబ్బు కట్టమంటారు. మొన్న నా గేదికి పంచాయితీవోలు మూడు రూపాయిలు జెరిమానా ఏస్తే, ఆ డబ్బుని గేదిగలోడు కట్టేసి నాకిచ్చిన నెల జీతంలోను తెగ్గొట్టీసేడు. యిప్పుడు మళ్ళీ అదే ఇబ్బందొచ్చిపడింది" అని పూతలేని సీతిగాడు వుసూరుమని చెప్పేడు.

"అదీగాక ఈరోజు తన పొలంలో పశువులు మెయ్యడం పెంటయ్య చూసేడు. సుమారు ముప్పైనలభై పశువులకి జెరిమానా ఏస్తాడు. నూరూ, నూట పాతికి రూపాయలు రాబెట్టుకుంటాడు. ఈ పాటికీ వూరు కొసకి వచ్చిన పశువుల్ని అడ్డగించి




పాల వెన్నెల ఆకాశంపై
మబ్బులా మూగిన డబ్బు
విద్య జీవితంలో మిథ్యా
విలువల్ని మిగిల్చిన

'డబ్బు'

రచన:
'సింహప్రసాద్'

12-6-81 సంచిక నుంచి
ప్రారంభం!

బందిరిశాల్లో బందించమని తన పాలి కాపుల్ని పంపించే వుంటాడు"అని అంతా ఆలోచిస్తుంటే.

"ఫరవాలేదు పదండి్రా" అన్నాడు తెయ్యాల మొగుడు.

పొద్దు పోయింది.

పశువులు మంద కదిలింది.

పశువులు మంద నీటిగోర్డి దాటి. ఇస్కూలు బరి దాటి ఈదిలోకొచ్చేసరికి పెంటయ్య పంపిన కంబార్లు కర్రలు పట్టుకొని మందనడ్డి బందిరిశాలకి తోలి కెల్లడానికి దారి తప్పించి దమాయించు తున్నారు.

దేవుడు అడ్డిన పశువుల్ని ఆపుజేసి—

"నా మాటని పశువుల్ని వదిలీయండన్నాడు."

"బందిరిశాలకి డబ్బు కట్టిస్తే వదిలిస్తా" మన్నారు కంబార్లు.

"ఎవులుకురా అది బందిరిశాల? ఆ బందిరిశాల్లోను ఈ పశువులుకన్నా ముందు మిమ్ముల్ని బందించీగల్ను వగ్గం డొగ్గండి" అని మందని చెల్లాచెదరు గొట్టేడు దేవుడు.

ఈ లోపు పొలాలనుంచి గడ్డి మోపులు తెచ్చినోలు - గత్తాలు పెరిగినోలు - అంబలటికెలు తీసుకొచ్చినోలు - బల్లు తోలు కొస్తున్నాలు. ఏర్లు తెస్తున్నాలు - బిక్కలు తోలుకొస్తున్నాలు ఆ చుట్టూ మూగుతున్నారు.

ఉత్తర గో్రగహణంలో అర్జునుడులాగ దేవుడు పశువుల్ని వుల్లగించి యిల్లకు తగుల్తుంటే కొంతమంది 'భళిభళి - సెబాష్ - సెబాష్' అంటూ ఆవేశపడుతున్నారు.

అది జూసి ఆ కంబార్లు తగువు పెరిగితే తలకాయలు బద్దలవుతాయని. అందులో దేవుడుతోని తగువు మాసెడ్డ సికాకని మెల్లగా రాజీకి దిగబోతున్నారు.

"పోని. మీరందరూ వచ్చి మా యెజుమాంతోని సెప్పుకొండి పశువులు వగ్గిస్తాం" అన్నారు.

"ఎల్లి మీ యజమాన్నే మా దగ్గరికి రమ్మనండి. మావుఁ సెప్పవలసిన మాటలు మావూఁ సెప్పుకుంటాము" అన్నాడు దేవుడు.

ఆ ఎనకనుండి.

"మీరూ ఎల్లకపోతే. మీ పశువుల్ని పంపకపోతే. పంచాయితీ పద్ధతి పెట్టిన పద్ధతినే కాదంటారే్రటా" అని ఆ పక్కకిల్లీ బడ్డీ దగ్గిర నిలబడి అంతా చూస్తున్న ఆ వూరు కర్ణంగారు అడగడానికి ముందు కొచ్చేడు.


పంచాయితీ "రూలు" అనీసరికి దేవుడికి వల్లుమండింది. కర్ణంగారిని చూసేసరికి కడిగియ్యా లనిపించింది.

"మన పంచాయితీకి పరువూ—మర్యాద- ఎప్పుడో పోయింది" దెప్పుతున్నట్టు అన్నాడు దేవుడు.

ఆ మాట కర్ణంగారికి బు్రర గానుగలో పెట్టి నలిపీసినట్టుగయ్యింది.

"బాంచాత్ - పడక. పడక సరిజోడి వోడుతోనే వాదన పడిందని" జనం ఆల చుట్టూ కట్టుకట్టినట్టు చేరి నిలబడుతున్నారు.

"చేసిన తప్పుని వప్పుకోకుండా ఆ బుర్ర తిరుగుడు సమాదానం మంచిదికాదురా దేవుడు. పెంకితనం చూపించి జెరిమానా చెల్లించకుండా జబర్దస్తీగా ఎల్లాలని చూస్తున్నావు కాబోలు" అని పంచాయితి అంటే నేనే నన్నట్టు సగర్వంగా అడిగేడు కర్ణం.




"సిల్లిగవ్వకూడా సెల్లించాలని మాకు లేదు. అందుకే మా పశువుల్ని మేం అడ్డుతున్నాం. మీలాంటి పెద్దలు సల్లసల్లగా బందిరిశాల్లో పశువులు రాత్తిరికి రాత్తిరి తోలుకెల్తారు. మాఁవు కొంచెం అల్లరి పెట్టి తోలుకెల్తన్నాం అదే తేడ" అని క్రరిరిసి కన్నుల పెట్టినట్టు సమాదానమిచ్చేడు దేవుడు.

'ఆఁ' గుట్టులన్నీ బయిటపడతన్నాయని చుట్టూవున్న జెనం ఏకపట్టున ముందు కొచ్చేరు.

"నువ్వేటంటున్నావో—ఎవలగురించి అంటున్నావో పేరుపెట్టి చెప్పు. ఆ దొంక తిరుగుడు దేనికి" తప్పుచేసిన వాడికి తగిన శిక్ష విధిస్తానన్నట్టు అడిగేడు కర్ణం.

"మీ రడగవలసింది నన్నొక్కడ్నే కాదు. ఇదుగో ఈ లందర్నీ అడగండి. ఒక్కొక్కడూ ఒక్కొక్క కథ సెప్తాడు. వూరుమ్మడి మావిఁడితోటలోను మావిఁడికాయలు వూరగాయి పెట్టుకోవడానికి మీ పిల్లలూ. ఆ మునసబు పిల్లలూ సంచులు కొద్ది దుల్లగొట్టి పట్టికెల్ల లేదా! అదే తోటలో గాలిగి రాలిన మాఁవిడికాయలు మాలగుంటడు ఏరుకుంటే - ఆడికివ్వవలసిన పొల్లాయి గింజలు పొందకుండా జేసేరు. పిల్లలన్నెప్పుడు అందరిపిల్లలూ ఒక్కటే. జెరిమానా పిల్లలూ. జెరిమానా లేని పిల్లలూ ఏరేగుంటారేటో మీరే సెప్పండి" అని తప్పులపట్టి యిప్పి చదువుతుండగా:

"కొండోలుకి సెంది పోయిన తామర సెరువులోను. చేపల్ని పెంటయ్య తన యింటిలో ఈ రకాలతనం జరిగిన రోజున రాత్తిరికి రాత్తిరి కంబారుల్ని పంపించి దొంగతనంగా చేపల్ని పట్టించనేదా? ఆ సంగతి కొండోలు మనవి జేసుకుంటే— ఆలు మా కంబార్లు కారు. అదెవులో దొంగలని కొట్టిపారీనేదా?" అని జనంలోనుంచి ఒక గొంతు ఘణాయించి పలికింది.

పశువులు కాసినోలుకి మరీ ధైర్యమనిపించింది.

"అంతేకాదు కర్ణమా. నిన్నగాక మొన్న పెంటయ్య తమ్ముడుగారి గేది. గంటోలు గంటిసేని మేసిందని బందిరిశాల్లో నెడితే- జెరిమానా సెల్లించకుండా ఇప్పి తోలుకెల్లేరోలేదో- ఆ పెంటయ్యనే ఎల్లి అడగండి."

"అవును అడగండి" అని అయిదారు గొంతులు కేకలేసి గోల జేసినాయి.

ఆ కేకలూ, అల్లర్లూ, ఎకిలిగింతలూ ఇంటుంటే కర్ణంగారికి కళ్ళు చెమ్మగిల్లి

పోతున్నాయి. అర్నచర్నాలు ఆడకుంటు న్నాయి.

"కడుపు కొట్టగలరేమోగాని — కల్లు కప్పలేరు బాబు" అని ఆ జనం ఇరుకు ల్లెల్లి దళ్లైఏల్లి ముసిలోడు దారి జేసుకో నొచ్చేడు. తనని జూసి తావఁసంలో జనం తాజా పడ్డారు.

"ఈలు మీ పిల్లల్లాంటి పిల్లలే బాబు — ఆ పశువులు జీతం కోసం కాస్తున్న పశువులు ఆటలోను అంటిపండులాగ పిల్లలు చేసిన తప్పులు పెద్దోలం - సవరించుకోవాల. మీ జెరిమానా పద్దతి పొలం పుట్టా వున్నోలు మీద కన్నా. పొలం పుట్టా లేనోలు మీదే — రాజరికం సెలాయించుతందని అందరికీ తెలిసిపోయింది. అందరి వ్యవసాయాలు బాగుపడతాయని మొదట్లో మీరీ జంతువులమీద ఏసిన జెరిమానా మనుషులు మీద కెళ్ళింది. అసలు లోకంలోను పెతీ పద్దతి వూరు పేరునీ—సంఘం పేరునీ పుట్టించి ఆస్తులునోళ్ళలు ఆస్తులు లేనోల్ని ఏల్తంట్రు. అవునంతావా కాదంటావా" అన్నాడు ముసిలోడు.

కర్ణంగారికి తిరిగి సమాధానం చెప్పడానికి కాలు సేతులూ అందడంలేదు.

"అసలీ సిక్కంతా మనూరుకి పంచాయితీ పెట్టినసుంచి వచ్చింది. ఆ మాటా కాదంటావా" అని మల్లి అడిగేడు ముసిలోడు.

"ఆ మాట నిజం- పంచాయితి రాక ముందు బందిరిశాల నేకముందు. జెరిమానా అంటే మనకేటో తెల్దు. అప్పుడు ఎవుడు మెరకమీద గడ్డుంటే ఆడి మెరకమీద అందరి పశువులూ మేపుకుండోలుం" అన్నాడు కొంచెం కొంచెం కొప్పుపండిన సామాన్యరైతు.

## విప్లవ నవ్వు

తన భుజాలమీద
భూజాన్ని మోసే అగ్నిపువ్వు
శ్రమైక సౌందర్యం నించి పుట్టిన
సమైక్య విప్లవ నవ్వు.

—రాజా విజయసారధి

"అయితే అప్పుడూ జెరిమాన వుండేది కాని, కడుపుసొద తీర్చుకునోళ్ళడుకి జెరిమానా వుండీదికాదు. కాని పని చేసినోడుకీ జెరిమానా వుండేది. అయితే నా అనుభవం తోని సెప్పవలసిందే ఉంటే ? పశువులు గడ్డి మేసిందానికీ, నీరు తాగిందానికీ, ఈ జెరిమానా పద్దతి ఇలాగే సాగించితే — మేసిన పశువులూ నష్టపోవు - ఆటి యెజుమానులూ నష్టపోరు, ఆటిని కాసిన పాలికాపులే నష్టపోతారు. అలాగ నష్టపోయిన కారణాలు మనూర్లోను- ఏర్పడిపోయినాయి. అదెలాగంటే ఒకప్పుడు పంటభూములు పంటవిగా -మేతభూములు మేతభూములుగా వుండేవి. ఆ తరవాత మన అయ్యాలు వరగట్టిన మల్లు — పెంటయ్యకీ పెంటయ్యలాంటి షావుకార్లుకీ- అప్పులుకింద అవిఁవున్నాయి. ఆ దెబ్బతోని ఆ పశువులు మేసిన మెరకల్ని మీ కాలంనాటికి మీఁవూ వరగట్టి ఆలప్పులుకిందే ఆలకిచ్చేసినాము. ఇప్పుడు ఈ పిల్లల కాలంనాటికి ఆ పశువులు బతకడానికి సోటునేకుండా అయిపోయింది— అతగాడి పశువులు మాత్రం అక్కడే మేస్తన్నాయి. అతగాడి పంటభూములు అంతకంతగా పెరిగేయి. మనోలుకి పశువులు మేపించుకున్న మెరకలూ లేవు. పంటభూములూ లేవు. మనుషులుకైతే రూల్లుపెట్టి అడ్డీ ఆపగల రేటోగాని నోర్లేని పశువుల్ని అడ్డీ ఆపితే అవి వూరుకోవు. అందుచేత రూపం లేని దేవుడు చేసిన తప్పులు సెమించినట్టు నోర్లేని పశువులు చేసిన తప్పులు సెమించాల. నేదంటే నోరునోళ్ళలూ, లోకాన్ని తెలుసుకునోళ్ళలూ బందిరిశాల్లు బద్దలు కొట్టి బతకడం జరుగుతుంది- ఇదినా అనుభవంతో సెప్పినమాట - తరవాత నీ ఇష్టం." అని ముసిలోడు ముక్కుసూటిగా సెప్పేసరికి :

"అందుకని పాడయ్యినవారు పాడవ్వకుండా, ఎదుట వాడ్ని పాడు చెయ్యడం తప్పుకాదా" అని ఆఖరి ప్రశ్నగా అడిగి ఎలిపోవాలని అడిగేడు కర్ణం.

"అదే బాబూ ఒకడు పాడయ్యి ఒకడు బతకడంతోనే ఈ తిరకాసంతా వుంది. మీకు తెలుసు, మీకు తిండి పెట్టిన భూవులూ, మీ పశువులుకి మేత పెట్టిన మెరకలూ, అతగాడికే సెందిపున్నాయి. అలాంటప్పుడు అడిగినోల్లుం మామవుతాము- ఆస్తులునోళ్ళడు అతగాడవుతాడు. ఆ విధంగా అడిగినోల్ని అడ్డడానికే ఈ రూలు పుట్టింది. ఆ రూలు సెప్పుకోవడానికి అందరికీ సమానంగా వుంటాది - కాదన్ను - కాని కాపాడ్డంలో మాత్రం పెంటయ్యనే కాపాడతంది" అన్నాడు ముసిలోడు.

మల్లీ అడ్డుప్రశ్న వెయ్యబోతున్నాడు కర్ణం. దేవుడుఆగమన్నెట్టుముందుకొచ్చి:

"మరి నాబంనేదు తాత, నువ్వెన్ని సెప్పినా ఈ కర్ణం అడ్డు పెశ్నలు ఏత్తునే వుంటాడు. ఒరే పశువుల్ని యిల్లకాసి తిప్పండి. దుల్లగొట్టి కొట్టండి యెవుడొత్తాడో సూసుకుందుం." అందరి దుక్కా ఎగిరి కేకేసేడు దేవుడు.

అంతే-జనం సముద్రంలాగపొంగేరు. కంబాల్ల బంధంలో వున్న పశువుల్ని తోకలు తిప్పి- 'ఓహో.... ఎహే'.... అని పుల్లగించేరు - పశువులు కంబారోలు కర్రలమీదలెల్లి దాట్లేసి గెంతినాయి. 'ఓ'అంటే—'ఓ....'! 'ఓ'....అంటే—'ఓ' అని జనం— ఆ ఆలమంద ఎనకాల పరుగులు తీస్తుంటే—కంబార్లు కూడా కలిసి జైజైలు కొట్టేరు. జనంతో కలిసేరు.

దేవుడు సంతోషించేడు.

ముసిలోడు మురిసిపోయాడు.

కర్ణం కర్రలాగ నిలబడిపోయాడు.

●

